ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సూర్యాపేటటౌన్ : టీకుమట్ల జెడ్పీహెచ్ఎస్ 1995–96 సంవత్సరం బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థులు జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ హోటల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బసవరాజు శ్రీను, బి.నర్సయ్య, కల్లూరి శ్రీనివాస్, రమేష్, సుభాషిని, రోషిని, పార్వతమ్మ, సరిత, సత్యవతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ


తిరుమలగిరిలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు


సూర్యాపేటలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

తిరుమలగిరి : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పెన్షనర్లకు పెన్షన్లు, డీఏలు సకాలంలో చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శులు సారంగుల నర్సయ్య, మందడి పద్మారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం తిరుమలగిరి మండలశాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగుల హెల్త్ స్కీం రూ.10 లక్షలకు పెంచి అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బన్సరి నర్సయ్య, కోశాధికారి పి.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు ఎం.రాములు, జయపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, కుమారస్వామి, దేవ కుమార్, సారంగపాని తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, జె.యాకయ్య, కె.అరుణభారతి, వెంకటయ్య, దామోదర్, పాపిరెడ్డి, నాగేశ్వర్‌రావు, బి.ఆడం, రమేష్, సోమయ్య, డి.శ్రీనివాస్, ఎం.రవీందర్, రమేష్, ఉదయభాస్కర్, గౌస్, సోమయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం

తుంగతుర్తి : వెంపటి గ్రామంలోని ఎస్సీ కొత్త కాలనీలో ఉన్న విద్యుత్ హై టెన్షన్ వైర్లు తొలగించడంతో కాలనీవాసులు ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20ఏళ్లుగా ఎస్సీ కాలనీలో హైటెన్షన్ విద్యుత్ వైర్లతో ఇబ్బందులు పడ్డామని అన్నారు. గత ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు తమ సమస్యను చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాయం సోమిరెడ్డి, సగ్గం నర్సయ్య, మూరగుండ్ల వీరయ్య, తప్పెట్ల శంకర్, సంజీవరెడ్డి, సూదగాని రాజయ్య, నర్సయ్య, వెంకన్న, పరశురాములు, రవి, ఎల్లయ్య, ముత్తయ్య, రమేష్, రాజు, దినేష్, అశోక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న కాలనీవాసులు

ప్రజల సహకారంతో అభివృద్ధికి కృషి

తుంగతుర్తి : ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దాయం సోమిరెడ్డి అన్నారు. ఆదివారం వెంపటి గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధులను పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ప్రతి వీధిలో సీసీరోడ్లు వేయిస్తానని అన్నారు. వెంపటి గ్రామాన్ని మండలానికి ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామానికి చెందిన చిట్టిపాక వీరస్వామి కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా అతడిని పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సగ్గం నర్సయ్య, మూరగుండ్ల వీరయ్య, తపెట్ల శంకర్, సంజీవరెడ్డి, రాజయ్య, నర్సయ్య, వెంకన్న, పరశురాములు, రవి, కొండగడుపుల ఎల్లయ్య, ముత్తయ్య, రమేష్, రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


వెంపటిలోని ఎస్సీకాలనీలో వీధులను పరిశీలిస్తున్న దాయం సోమిరెడ్డి, నాయకులు

మాలధారుల ఇరుముడి

అర్వపల్లి : అడివెంల, తిమ్మాపురం గ్రామాల్లో ఆదివారం హనుమాన్ మాలధారులు ఇరుముడి మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అడివెంలలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే తిమ్మాపురం సూర్యక్షేత్రం ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇరుముడి వేడుకల్లో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, తిమ్మాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, బొడ్డు శంకర్, బొడ్డు వెంకట్, బొల్లం బాలరాజు, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం

నాగారం : ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా మండలంలోని నాగారం, ఫణిగిరి, వర్ధమానుకోట గ్రామాల్లో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు మాట్లాడారు. భగవద్గీత ఆవశ్యకతను, హిందూ ధర్మ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సూర్యాపేట కమిటీ అధ్యక్షుడు వీరయ్య, భవాని, గణేష్, మణికంఠ, ప్రవీణ్, శుభకృతి, వీరయ్య, నాగమణి పాల్గొన్నారు.

పేద విద్యార్థికి చేయూత

తుంగతుర్తి : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన రెడ్డిమల్ల రాజేష్ వీఎల్ఎస్ఐ శిక్షణ కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్‌కు తెలియజేశారు. దీంతో ఆయన వెంటనే స్పందించి రాజేష్ శిక్షణ పూర్తయ్యే వరకు కావాల్సిన ఫీజు రూ.1,20,000 తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం రూ.20,000 ఆర్థికసాయం అందజేశారు.

ప్రధాన కార్యదర్శిగా గిరి

అర్వపల్లి: తెలంగాణ రాష్ట్ర స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ (టీఎస్‌వైఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జాజిరెడ్డిగూడేనికి చెందిన బండారి గిరి నియమితులయ్యారు. ఇదే గ్రామానికి చెందిన చల్లా నర్సయ్యను నల్లగొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ రింగు రాంబాబు ఆదివారం నియామకపత్రాలను అందజేశారు.

విద్యార్థుల వినూత్న ప్రదర్శన

ఆత్మకూర్ (ఎస్) : 2024కు స్వాగతం పలుకుతూ ఏనుబాముల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం వినూత్నంగా ప్రదర్శన చేశారు. 2024 ఆకృతిలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

వీరారెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలి


వీరారెడ్డి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారం : విప్లవోద్యమ నేత యానాల వీరారెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య, సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. యానాల వీరారెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని వీరారెడ్డి స్మారక స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, బయ్యం లింగయ్య, పెరబోయిన అవిలయ్య, అంజయ్య, కడారి సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు


రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న సభ్యులు

భానుపురి : తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిసెంబర్‌లో జన్మదిన వేడుకలు జరుపుకున్న రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు వి.రాములు, జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కోశాధికారి హమీద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ టి.లక్ష్మీకాంతరెడ్డి, భాస్కరాచారి, కృపాకర్ రెడ్డి, గట్ల సోమయ్య, వీరయ్య, రామయ్య, కే.సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చివ్వెంల : కుడకుడలో ఆదివారం టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా దురుసోజ్ శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శిగా సునావత్ సైదా నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా డి.లాలు, వరలక్ష్మి, కార్యదర్శులుగా యాదయ్య, సైమోన్, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి, అనురాధలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, గంగరాజు, రవీందర్, కోటయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చివ్వెంల : బి.చందుపట్ల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 1997–98 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు తమ తోటి స్నేహితుడు ధరావతు శ్రీను నాయక్ కుమార్తె రాజేశ్వరి ఎంబీబీఎస్ చదువుకోసం రూ.35 వేల ఆర్థికసాయం చేశారు. ఆదివారం స్నేహితుడి స్వగ్రామమైన పాండ్యానాయక్ తండాలో అతని కుమార్తెకు నగదు అందజేశారు. కార్యక్రమంలో లాలు, శివరాం, సలీం, వెంకట్ రెడ్డి, కృష్ణ, అమృ, శ్రీను, గోపిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యక్షుడిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు

అర్వపల్లి : యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా సూరారం నవీన్‌ను కొనసాగిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆదివారం ఉత్తర్వుల కాపీని అందజేశారు. నవీన్‌ను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానించారు.

















